ప్రజాశక్తి
మంగళవారం 6 ఫిబ్రవరి 2024 5
శ్రీకాకుళం

రౌడీషీటర్లలో పరివర్తన రావాలి

శ్రీకాకుళం : తెలిసీ తెలియక చేసిన తప్పుల వల్ల సమాజంలో రౌడీషీటర్లుగా ముద్రపడిన యువకుల్లో పరివర్తన రావాలని రెండో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. నగరంలోని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇపిఎస్ పెన్షనర్లకు అన్యాయం

- కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు ఇవ్వాలి
- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.జి.కె మూర్తి
- కలెక్టరేట్ వద్ద పెన్షనర్ల రిలే నిరాహార దీక్ష

మాట్లాడుతున్న వి.జి.కె మూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఇపిఎస్ పెన్షనర్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.జి.కె మూర్తి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.పాపారావు, ఎం.ఆదినారాయణమూర్తి విమర్శించారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ సమీపాన పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఐదు రోజుల పాటు చేపట్టే రిలే నిరాహార దీక్షలను సోమవారం వి.జి.కె మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ పెన్షన్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇపిఎస్ పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది ఇపిఎస్ పెన్షనర్లలో 80 శాతం మందికి నెలకు కనీస పెన్షన్ రూ.రెండు వేలకు మించి రావడం లేదని, వీరిలో సగం మంది పెన్షన్ రూ.వెయ్యి లోపు మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరాసరి పెన్షన్ రూ.1482 మాత్రమే వస్తోందని, పెన్షనర్లకు కరువుభత్యం ఇవ్వడం లేదని విమర్శించారు. పెరుగుతున్న జీవన వ్యయం కారణంగా వారి పెన్షన్ నిజ విలువ క్రమంగా తగ్గుతోందని, దీనివల్ల జీవిత చరమాంకంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కనీస పెన్షన్ రూ.మూడు వేలు, కరువు భత్యం ఇస్తామని బిజెపి హామీనిచ్చిందని గుర్తుచేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నా ఆ హామీని అమలు చేయలేదన్నారు. పెన్షన్ పెంపుదల కోసం నియమించిన కోష్యారీ కమిటీ, హైపవర్ కమిటీ, పార్లమెంటరీ కమిటీలు పెన్షన్ పెంపునకు అనుకూలంగా సిఫార్సు చేశాయని తెలిపారు. సుప్రీంకోర్టు కూడా పెన్షన్ పెంపునకు అనుకూల తీర్పు ఇచ్చిందని, బిజెపి ప్రభుత్వం మాత్రం నేటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇపిఎస్ పెన్షన్ కార్పస్ సుమారు రూ.7 లక్షల కోట్లు కాగా, దానిపై వడ్డీ సుమారు రూ.51 వేల కోట్లు వస్తోందని తెలిపారు. అందులో కేవలం 25 శాతం మాత్రమే పెన్షన్ చెల్లింపులకు వినియోగిస్తున్నారని చెప్పారు. ఏటా పెన్షన్ ఫండ్ పెరుగుతున్నా చెల్లింపుల్లో అన్యాయం జరుగుతోందన్నారు. 2014 ఆగస్టు తర్వాత ఉద్యోగం చేరిన వారికి సిపిఎస్ పరిధిలోకి వస్తారని, దీనివల్ల భవిష్యత్‌లో ఇపిఎస్ పరిధిలోని ఉద్యోగులు, పెన్షనర్ల సంఖ్య తగ్గుతుందన్నారు. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు, కరువుభత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌దారునికి భాగస్వామితో సహా వైద్యం ఉచితంగా అందించాలన్నారు. వృద్ధులకు గతంలో ఇచ్చిన రైల్వే రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ లెక్కింపులో ప్రోరేటా పద్ధతిని రద్దు చేయాలన్నారు. పోస్టల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటరావు, కార్యదర్శి కె.చంద్రశేఖరరావు సంఘీభావం తెలిపారు. నిరాహార దీక్షలో అసోసియేషన్ నాయకులు ఎల్.అనంతరావు, కె.వేణుగోపాలరావు, బి.వెంకటరావు, బి.ఎల్ రావు, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

డిఇఒ కార్యాలయం వద్ద వంట కార్మికుల ధర్నా

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మహాలక్ష్మి, కె.నాగమణి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఉత్తర డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరీ చేయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచకుండా ఆర్థిక దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. వంట సమయంలో ప్రమాదాలు సంభవిస్తే కనీసం పట్టించుకునే వారు లేరన్నారు. కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని కొన్నేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి వారికి పూర్తి వైద్య సదుపాయాన్ని ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించి వారి ఆరోగ్యాలను కాపాడాలన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. స్కూళ్లలో మంచినీరు, వంటషెడ్, వంటపాత్రలు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు యూనియన్ ఆధ్వర్యాన ప్రభుత్వానికి తెలియజేసేందుకు పలురూపాల్లో నిరసన తెలియజేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రూ.10 వేలు వేతనం ఇస్తామని హామీనిచ్చారని, ఆ హామీని నెరవేర్చకుండా అన్యాయం చేశారన్నారు. మరోవైపు సకాలంలో బిల్లులు, వేతనం చెల్లించడం లేదన్నారు. ప్రతి నెలా ఐదో తేదీ లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనుకోని రీతిలో కార్మికులు మృతి చెందితే మట్టి ఖర్చులు చెల్లించాలని, వేతనాలతో పాటు సెలవులు, మెటర్నటీ లబ్ధి చేకూర్చాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, నాయకులు ప్రకాష్, ఎండిఎం యూనియన్ జిల్లా నాయకులు వి.లక్ష్మి, ఎ.రాధ, ఎ.కళావతి, పి.భాదేవి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో నాలుగు చెక్‌పోస్టులు

ఆన్‌లైన్ విధానంలో పర్మిట్లు : డిటిసి

మాట్లాడుతున్న డిటిసి చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

రానున్న ఎన్నికల నేపథ్యంలో ఒడిశా, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం, నగదు, ఇతర నిషేధిత వస్తువులు అక్రమ రవాణాను నిరోధించేందుకు ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు రవాణాశాఖ ఉప కమిషనర్ ఎ.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పురుషోత్తపురంలో గల రవాణాశాఖ తనిఖీ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో జిల్లాలో పురుషోత్తపురం, వసుంధర, సిద్ధిగాం, అచ్యుతాపురం వద్ద పోలీసు, రెవెన్యూ, ఎస్ఇబితో కలిసి చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనదారులు సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆఫ్‌లైన్ పద్ధతిలో పర్మిట్ తీసుకోవాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్‌లో తీసుకుంటే సరిపోతుందని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు తాత్కాలిక పర్మిట్లు ఆన్‌లైన్‌లో తీసుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ కార్యాలయాలు, తనిఖీ కేంద్రాల వద్ద క్యాష్‌లెస్, ఫేస్‌లెస్ విధానం అమలవుతోందన్నారు. మోటారు వెహికల్ కార్యాలయానికి వెళ్లనవసరం లేకుండానే రెన్యువల్స్ వంటి 80 శాతం సేవలను ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చున్నారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సత్వర సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రాష్ట్రంలో రోడ్డు పన్ను పూర్తి మినహాయింపు ఉందని తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన

పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద లారీల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన డిటిసి చంద్రశేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ఈనెల 19వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు చేయాల్సిన ప్రథమ చికిత్సను ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ పి.దేవేందర్ రెడ్డి వివరించారు. అనంతరం సామూహిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మెటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, అసిస్టెంట్ ఎంవిఐలు దుర్గాప్రసాద్, పార్వతి, అమృత తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన పొత్తుతో వైసిపికి వణుకు

- ధర్మాన అబద్ధాలకోరు
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పొందూరు

టిడిపి, జనసేన పొత్తు బంధం బలపడడంతో వైసిపిలో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం నగరం, పొందూరులోని టిడిపి కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీతో వైసిపి నాయకులు వారిపై దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వైసిపి ఓటమి ఆ నాయకుల కళ్లెదుట కనబడుతుండడంతో వారు భయాందోళన చెందుతున్నారని చెప్పారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇంటి పేరులో ధర్మం ఉన్నా, ఆయన మాటల్లో అంతా అధర్మమేనని విమర్శించారు. వంశధార విషయంలో అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ధర్మాన అపర భగీరథుడని, రాజనీతిజ్ఞుడని, జిల్లా అభివృద్ధి ప్రదాత అని పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేస్తుంటారని, అందులో నిజం నేతి బీరకాయ చందంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా కొనసాగుతున్న సమయంలో వైసిపిని ఉద్దేశించి అది ఓ కోళ్లఫారం టెంట్ అని సంబోధించిన విషయాన్ని గుర్తుచేశారు.

1996లో వంశధార రైట్ మెయిన్ కెనాల్‌కు శంకుస్థాపన చేసి, భూసేకరణ కూడా చేసి ఆమదాలవలస ట్రాక్‌పై నీరు తరలించాలంటే అక్కడ వయోడెక్ట్ నిర్మించి వంశధార నదిలోకి టైలాండ్‌ను పెట్టింది టిడిపి ప్రభుత్వమని చెప్పారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ధర్మాన ప్రసాదరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారని, అందుకే అపరభగీరథుడు అయ్యారా అని ప్రశ్నించారు. కాలువలకు అనుమతి ఇచ్చింది, వయోడెక్ట్ తెచ్చింది, శ్రీకాకుళం, గార మండలాలకు నీరు ఇచ్చింది చంద్రబాబు అని అన్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించడం వైసిపి నాయకులకు, ప్రత్యేకించి మంత్రి ధర్మానకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, బొనిగి భాస్కరరావు, వి.సూరిబాబు, రామ్మోహన్, చినరంగ, బాడాన గిరి తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లి హుండీ ఆదాయం రూ.35.41 లక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో హుండీల ఆదాయాన్ని ఆలయ ప్రాంగణంలోని అనివెట్టి మండపంలో సోమవారం లెక్కించారు. లెక్కింపును ఆలయ ఇఒ వి.హరిసూర్యప్రకాష్‌తో పాటు విజయనగరం జిల్లా రామతీర్థం ఆలయ సహాయ కమిషనర్ కిషోర్‌కుమార్ పర్యవేక్షించారు. 42 రోజులకు గానూ రూ.35.41 లక్షల మేర హుండీ ఆదాయం సమకూరినట్లు ఇఒ తెలిపారు. నోట్ల రూపంలో రూ.34,60,804, చిల్లర నాణేల రూపంలో రూ.80,372 ఆదాయం వచ్చిందని వివరించారు. 20 గ్రాముల బంగారం, 1.600 కేజీల వెండి, విదేశీ మారక ద్రవ్యం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 29 డాలర్లు, నేపాల్ రాష్ట్ర బ్యాంకు 30, బ్యాంకు నెగరా మలేషియా 1 రింగ్గిట్, 10 టర్కీ లిరాసి వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

త్వరితగతిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి తహశీల్దార్లు, ఎంపిడిఒలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తోందని, క్షేత్రస్థాయిలో ఇబ్బందుల్లేకుండా ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఏ సచివాలయంలోనూ సున్నా రిజిస్ట్రేషన్ ఉండరాదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఉంటే జిల్లా రిజిస్ట్రార్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

కుల గణన పూర్తి కావాలి

కుల గణన సర్వే జిల్లాలో 85 శాతం పూర్తయిందని, మిగిలిన 15 శాతం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి తహశీల్దార్, ఎంపిడిఒ తమ పరిధిలో కనీసం 200 కుటుంబాల సమాచారాన్ని స్వయంగా పరిశీలించి క్రాస్ చెక్ చేసుకుని నివేదించాలన్నారు. జిల్లాలో 1.72 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు ఇంకా పంపిణీ చేయాల్సింది ఉందన్నారు. ఆయుష్మాన్ కార్డుల పంపిణీ కూడా వీటితో పాటు రానున్న మూడు రోజుల్లో శతశాతం పూర్తి చేయాలన్నారు. 2022-23 సంవత్సరానికి గానూ విడుదలైన 15వ ఆర్థిక సంఘ నిధులకు ఈ-గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్‌లో పూర్తిస్థాయిలో బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు.

ఎన్నికల సిబ్బంది డేటా అప్‌లోడ్ చేయాలి

ఎన్నికల విధుల్లో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బంది వివరాలను ఎన్నికల పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో జిల్లా, మండలం, గ్రామం, హోదా తదితర వివరాలను అప్‌లోడ్ చేసి రెండు రోజుల్లో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, వైద్యారోగ్య, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల డేటా శత శాతం నమోదు కావాలని స్పష్టం చేశారు. ఇందుకు రెండు రోజుల గడువు మాత్రమే ఉందని చెప్పారు. తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు ఉన్న వారికి ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఒ ప్రసన్నలక్ష్మి, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామ్, డిపిఒ రవికుమార్, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్, డ్వామా పీడీలు విద్యాసాగర్, శాంతిశ్రీ, చిట్టిరాజు, జిల్లా రిజిస్ట్రార్ కె.మన్మథరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌పి ప్రేమ్ కాజల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఎఎస్‌పి (అడ్మిన్)గా డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఎస్‌పి తిప్పేస్వామి నుంచి ఛార్జ్ తీసుకున్నారు. ఎస్‌పి జి.ఆర్ రాధికను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆమెకు స్వామి వారి శేషవస్త్రాలు, జ్ఞాపికను అందజేశారు.

జి.సిగడాం : బాతువ సర్పంచ్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

పలువురు సర్పంచ్‌ల గృహ నిర్బంధం

చలో అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - ఆమదాలవలస, నౌపడ, లావేరు, జి.సిగడాం

సర్పంచ్‌ల సమస్యలపై సర్పంచ్‌ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్స్ ఆధ్వర్యాన ఈనెల ఆరో తేదీన తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనకుండా జిల్లాలో పలువురు టిడిపి అనుకూల సర్పంచ్‌లకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సర్పంచ్‌ల ఇళ్లకు వెళ్లి శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశమున్న నేపథ్యంలో చలో అసెంబ్లీకి వెళ్లకూడదని చెప్పారు. నోటీసులను ధిక్కరించి వెళ్తే చట్టపరమైన చర్యలు తప్పవని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆమదాలవలస మండలంలోని శ్రీనివాసాచార్యులపేట, బొబ్బిలిపేట సర్పంచ్‌లు బొడ్డేపల్లి గౌరీపతిరావు, గొండు రమణ, సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసురాజును గృహ నిర్బంధం చేశారు. లావేరు మండలం పెద్దరావుపల్లి సర్పంచ్ కొన్ని హేమసుందర్, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఎ.కృష్ణారావు, గురుగుబిల్లి సర్పంచ్ బి.కళ్యాణి, జి.సిగడాం మండలం మదుపాం సర్పంచ్ బి.అప్పలనాయుడు, బాతువ సర్పంచ్ డి.ఆదినారాయణ, గొబ్బురు, ఎందువ తదితర సర్పంచ్‌లను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బొడ్డేపల్లి గౌరీపతిరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తోందన్నారు. సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి పోలీసులతో నిర్బంధం ప్రయోగిస్తోందని ధ్వజమెత్తారు.

రివర్ పాసింగ్ పోటీల్లో పతకాలు

శ్రీకాకుళం : కృష్ణా జిల్లా ఆక్వా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల నాలుగో తేదీన నిర్వహించిన కృష్ణ రివర్ పాసింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన కొర్న వెంకటరావు, రాకోటి కిషోర్, కనుగుల చంద్రభాను పతకాలు సాధించారు. కొర్ను వెంకటరావు వరుసగా మూడో ఏడాదీ బంగారు పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. కిషోర్, చంద్రభాను బెస్ట్ ఫినిషర్లుగా నిలిచారు. వీరికి బిసిసిఐ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎం.ఎస్.కె ప్రసాద్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు బహుమతులు ప్రదానం చేశారు. పతకాలు సాధించిన క్రీడాకారులను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, స్విమ్మింగ్ కోచ్ షేక్ సుభం, ప్రెసిడెంట్ సిహెచ్.వెంకట్, వైస్ ప్రెసిడెంట్ తిరుపతిరాజు, మాస్టర్ స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుప్పల వెంకటరావు తదితరులు అభినందించారు.

'స్పందన'కు 250 వినతులు



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టాలని, అలాగే ఉద్యోగుల స్పందన కార్యక్రమాన్ని కొనసాగించాలని ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు, జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం విన్నవించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన స్పందనలో వినతిపత్రం అందజేశారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రత్యామ్నాయంగా సింగుపురం సమీపాన నూతన భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కళావతమ్మ కోరారు. ప్రస్తుతం రిమ్స్ వైద్య కళాశాలలో వసతి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నట్టు వివరించారు. పోలాకి మండలం మబుగాంకు చెందిన ధర్మాన విశ్వనాథం తన భూమి ప్రభుత్వ అవసరానికి గతంలో సేకరించారని, పరిహారం చెల్లించలేదని తన వ్యక్తిగత ఖాతాకు పరిహారం జమచేయాలని కోరారు. శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెంకు చెందిన వికలాంగురాలు సోడిముడి లక్ష్మి తనకు జగనన్న కాలనీలో ఇల్లు మంజూరు చేయాలని కోరారు. సంతబొమ్మాళికి చెందిన గాయత్రీ కేశవరావు, కంద్రకు చెందిన తనకు బిసి-ఎ కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలని కోరారు. సారవకోట మండలం గోరిబందకు చెందిన జన్ని బుజ్జి గ్రామంలో ఇంటి నిర్మాణం చేపట్టామని, ఇప్పటి వరకు నిర్మాణ పనులకు సంబంధించి బిల్లు మంజూరు కాలేదని, బిల్లు మంజూరు చేయాలని విన్నవించారు. పలు సమస్యలపై జిల్లావ్యాప్తంగా వచ్చిన 250 వినతులను జాయింట్ ఎం.నవీన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహనరావు, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను, పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

జెడ్‌పిలో చేపడుతున్న పౌర సరఫరాలు, గృహనిర్మాణ శాఖ, రెవెన్యూ, వికలాంగులశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు చేపడుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖేలో ఇండియా విజేతలుగా నలిచిన క్రీడాకారులను అభినందించారు. అంతకుముందు నులిపురుగుల నివారణ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : #11-2-13, 1st ఫ్లోర్, బియస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర, సూర్య మహల్ ఎదురు, శ్రీకాకుళం-532001

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-02-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 650.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 89779 11633

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AMADALAVALASA
O.S.136/2021

Between :-
Koyyana Bhaskara Rao ...Plaintiff.
And :- **Puppala Venkata Ramana Rao & Others...** ..Respondents/Defendants.
To,
4th Defendant is :
Peddinti Lakshmi, W/o Peddinti Rajulu, Kameswari Peta,Moyyudu Peta, Sarubujjili Mandalam, Srikakulam District-Pin:532 190

పై నంబరు దావా లో వాది దావా షెడ్యూలు ఆస్తులు పంపకం కొరకు ప్రతి-వాదులు అయిన మీ పై దాఖలు చేసి వున్నారు. సదరు దావా లో 4వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం తే. **20-02-2024 దీ కి వాయిదా అయి వున్నది.** కావున వాయిదా నాడు పగలు 10:30 గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారియెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియడమైనది.

SUDHA SURYA RAO
B.SUDARSHANA RAO
KARANAM APPALANAIDU
ADVOCATES FOR THE PLAINTIFF,
SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT KOTABOMMALI
O.S 89/2021

Between:
Oriental Bank of Commerce, now as Punjab National Bank, situated at Sr Ram Gayathri Heights, Near Day and Night junction, Represented by its Branch managaer, Srikakulam -532001. ...Petitioner/Plaintiff
And:
K.Savithri and others ...Respondent/Defendant
To,
Respondent No.2:-
Kasimahanthi Ravi Kumar, S/o Narayana Rao, hindu, aged about 30 years, Cultivation, R/O H.No.1-107, Meghavaram village and Post, Santhabommali Mandal, Srikakulam District.

NOTICE

Please Take notice that the above matter stands posted on 12/02/2024 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **12/02/2024 at 10.30 A.M.** either in person or through an Advocate, your absence. failing which the matter will be decided in your absence.

P.V. RAMANA DAYAL
ADVOCATE,
SRIKAKULAM.

గిరిజన భూములకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి- మందస

మండలంలోని ఆదివాసీల భూములకు రక్షణ కల్పించి సాగులో గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న, ఉపాధ్యక్షులు ధర్మారావు, గురునాథ్, ఫాల్గుణరావు డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండలోగాంలో 110 గిరిజన కుటుంబాలు లక్ష్మీనారాయణపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 9, 26లో 70 ఎకరాలు భూమిని తరతరాలుగా సాగు చేస్తూ అనుభవిస్తున్నారని అన్నారు. ఈ భూములను కొంతమంది గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా కాజేయాలని చూస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి సాగు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సాబకోట పంచాయతీలో మాణిక్యపట్నం, సింగుపురం, బిత్తరబంద, బుడార్సింగి పంచాయతీలో సవర పద్మాపురం, కొండలోగాం పంచాయతీలో చాపరాయి వీధి గ్రామాల్లో గిరిజన భూములను అధికారులు, రాజకీయ నాయకుల అండ దండలతో గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారని అన్నారు. మండలంలోని వందలాది ఎకరాల గిరిజనుల భూములు ఇతర జిల్లాల నుంచి పెత్తందారులు వచ్చి ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. ఒడిశా సరిహద్దు గ్రామాల్లోని గిరిజనుల ఆస్తులు, శ్మశానాలు, చెరువులు అన్యాక్రాంతం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. గిరిజనుల భూములకు రక్షణ కల్పించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ముందుగా స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, సిఐటియు నాయకులు పి.దేవేంద్ర, ఆదివాసీ గిరిజనులు సవర మీనాక్షి, సవర ఝాన్సీ, సవర తిరుపతిరావు, సవర రమణ, సవర కూర్మారావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఆదివాసీలు

లక్ష్యాల పేరిట వేధించడం తగదు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తపాలాశాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులను టార్గెట్ల పేరుతో వేధింపులకు గురిచేయడం తగదని ఎన్ఎఫ్‌పిఇ జిల్లా కన్వీనర్ కళ్లేపల్లి గణపతిరావు అన్నారు. నగరంలో ప్రధాన పోస్టల్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి, మార్చి నెలల్లో రూ.2 లక్షల పొదుపు ఖాతాలను ప్రారంభించాలని జిల్లా ఉన్నతాధికారి హుకుం జారీచేశారని, ఈ టార్గెట్‌ల పేరుతో ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. టార్గెట్లు పూర్తిచేయని వారికి సెలవులను మంజూరు చేయకుండా నిలుపుదల చేస్తామని, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారని, దీంతో ఉద్యోగులు ఒత్తిడికిలోనై అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఇటీవల నగర పరిధిలో సబ్ పోస్ట్ మాస్టర్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ ఉత్తర్వులను ఉద్యోగుల వాట్సప్ గ్రూపులో ప్రచారం చేసి భయాందోళనలకు గురిచేశారన్నారు. పోస్టాఫీసులో నగదు జమ, ఉపసంహరణ ఫారాలు, కొత్త ఖాతాలు తెరిచేందుకు ఫారాలు, పాసు పుస్తకాలు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించకుండా ఉద్యోగులను వేధిస్తున్నారన్నారు. తీరు మారకపోతే ఈనెల 23న పెద్దఎత్తున అన్ని ఉద్యోగ సంఘాలు కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఫ్ఎన్‌పిఒ జిల్లా కన్వీనర్ వేణుగోపాలరావు, బిపిఇఎఫ్ జిల్లా కన్వీనర్ జి.వి.రమణ, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి విశ్వేశ్వరరావు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి- పలాస

గంజాయి తరలిస్తున్న మొత్తం నలుగురు సభ్యులున్న ముఠాను సోమవారం కాశీబుగ్గ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. గంజాయిని బ్యాగులో వేసుకొని ప్రయాణికుల మాదిరిగా పలాస రైల్వే స్టేషన్ రోడ్డులో మఫ్టీలో ఉన్న పోలీసులకు పట్టుబడ్డారు. వీరి నుంచి ఎంత మేరకు గంజాయి లభించిందో వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయం కాశీబుగ్గ పోలీసులకు ప్రశ్నించగా, విచారణలో ఉందని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

ధర్నా చేస్తున్న కాలనీవాసులు

కడుము గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కడుము పంచాయతీ కాలనీలో సర్వే నంబరు 28/3లో ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన స్థలంలో అధికార పార్టీ చెందిన నాయకులకు రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయడం అన్యాయమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కాలనీ వాసులతో కలిసి సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం స్థలంలో స్కూల్, వాటర్‌షెడ్ ఉందని, ఆ స్థలానికి ఆనించి ఖాళీగా ఉన్న స్థలంలో పట్టాలు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. ఆ స్థలానికి పాఠశాల విద్యార్థులకు ఆట స్థలానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి వి.గోవందరావు, ఇందువదన, రమణ, చిన్నారావు పాల్గొన్నారు.

అభిరామ్‌ను సన్మానిస్తున్న రాజేష్

అభిరామ్‌కు సన్మానం

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని ప్రగడపుట్టుగకు చెందిన బడ్డ అభిరామ్ వాలీబాల్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళ్యాణి ఆంగ్ల పాఠశాల కరస్పాండెంట్, జనసేన నాయకుడు లోళ్ల రాజేష్ ఆకాంక్షించారు. ఇటీవల చెన్నయ్‌లో జరిగిన ఖేలో ఇండియా జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎపి జట్టుకి సారథ్యం వహించి జట్టు బ్రాంచ్ మెడల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా అభిరామ్‌ను పాఠశాల ఆవరణలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అభిరామ్ సాధించిన ఘనత అతని తల్లిదండ్రులతో పాటు స్వగ్రామానికి కూడా గర్వకారణమని అన్నారు. ఇదే స్ఫూర్తితో అభిరామ్ మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందుమాధవి, ఎఒ రమేష్, బి.ప్రసాద్, బి.శాంతారాం, పి.శ్రీను, బి.రాంబాబు, బందారు దశరథరావు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండరాదు

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండరాదుని, అర్జీలపై సత్వరం స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్‌పి జి.ఆర్.రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజలను 29 మంది అర్జీలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా స్వయంగా అర్జీలదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కుటుంబ తగాదాలు ఐదు, మోసపూరితమైనవి ఆరు, ఆస్తి తగాదాలు రెండు, పాత ఫిర్యాదులు ఐదు, పౌర సంబంధాలపై ఆరు, ఇతరత్రా కారణాలు ఐదు వచ్చాయి. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి టి.పి.విఠలేశ్వర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి

రణస్థలం రూరల్: దేశంలోనే ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు చేసి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వైసిపి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల స్టూడెంట్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జి వడ్డాది పాణికుమార్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పేద విద్యార్థులకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాడు-నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చిందన్నారు. విద్యారంగంపై రూ.73, 417 కోట్లు ఖర్చు పెట్టి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యను అందిస్తుందన్నారు. 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52,925 ట్యాబ్‌లు పంపిణీ చేసిందన్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం అమలు చేస్తుందన్నారు.

నియామకాల రద్దు వరకు పోరాటం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండల కేంద్రంలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం వద్ద దళిత సంఘాల సంయుక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దళిత జెఎసి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో గత 28 ఏళ్లు నుంచి ఎస్‌సి, ఎస్‌టిల పట్ల రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా వైస్ ఛాన్సలర్ వ్యవహరించడం దురదష్టకరమన్నారు. లాలా లజపతిరాయ్ వైస్ ఛాన్సలర్ నుంచి ఇప్పటి వైస్ ఛాన్సలర్ నిమ్మ వెంకటరావు వరకు జరిగిన నియామకాలు పరిశీలించాలన్నారు. ఒక కులాన్ని పక్కన పెట్టి అక్రమ నియామకాలు చేపట్టారన్నారు. యూనివర్సిటీలో ఉన్న కొంతమంది ఉద్యోగులు, అసిస్టెంట్ రిజిస్టర్ వ్యవహార శైలి దుర్మార్గంగా ఉందన్నారు. తక్షణమే ఆయనను అసిస్టెంట్ రిజిస్టర్‌గా పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖల్లో నియామకాలపై సమగ్రమైన విచారణకు వైస్‌ఛాన్సలర్ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం దళిత సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ప్రస్తుత వైస్ చాన్సలర్ రజినికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ నియామకాలపై చేయిస్తామన్నారు. కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లేపల్లి రామ్‌గోపాల్, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్కా కృష్ణయ్య, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనెల అప్పారావు, దళితహక్కుల పోరాటసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోపి, సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దళిత జెఎసి నాయకులు

రోడ్డు నిర్మాణానికి విరాళాల సేకరణ

ర్యాలీ నిర్వహిస్తున్న కొమ్ముపుట్టుగ గ్రామస్తులు

ప్రజాశక్తి- కవిటి

తమ గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడి రాళు తేలిపోయాయని, రోడ్డు మరమ్మతులు చేసేందుకు విరాళాలు ఇవ్వాలని మండలంలోని నెలవంక పంచాయతీ కొమ్ముపుట్టుగ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం గ్రామంలో కలియ తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు ఇంటింటికీ తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించమని స్థానిక నాయకుల నుంచి నియోజకవర్గ నేతల వరకూ అందరినీ కలిశామని తెలిపారు. అదిగో ఇదిగో అంటూ ఏళ్లు గడిచిపోయాయని, తమ గ్రామానికి రోడ్డు మాత్రం వేయలేదని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తమ గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా శిథిలమైందని, దీంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక గర్భిణి స్కూటీపై వస్తూ తమ రోడ్డులో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడడంతో కలిచివేసిందని అన్నారు. అందులో భాగంగానే ప్రమాదం జరిగిన చిత్రాన్నే తాము ప్రచార బ్యానర్‌లో పెట్టి విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో కేవలం ప్రచారానికే పరిమితమవుతున్న నాయకులకు తమలాంటి మారుమూల గ్రామాల సమస్యలు పట్టవని, నాయకులు సహకరించకపోవడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని కొమ్ముపుట్టుగ తెలిపారు. ఇప్పటికైనా వారిలో చలనం వచ్చి తమకు రోడ్డు సౌకర్యం కల్పిస్తేచాలని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎల్.నరేష్, డి.శేఖర్, టి.రవి, జ్ఞానదాసు, బి.మాధవ్, బి.నరేష్, డి.శరత్, ఆర్.గోపాల్, బి.నితిన్ పాల్గొన్నారు.

రబీకి సాగునీరు అందించాలి

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని చీడివలస, జిల్లెడుమాకివలస, ఒదిపాడు, గవరంపేట, కోరాడలచ్చయ్యపేట గ్రామాలకు వేరుశెనగ రెండో తడికి పూర్తిగా నీరు లేదని పంచాయతీ నాయకులు మండల ప్రత్యేక సలహారులు ముద్దాడ భైరాగినాయుడు దృష్టికి సోమవారం తీసుకొచ్చారు. అలాగే కాలువలు వచ్చిన ఎగువ భాగన గ్రామాల రైతులు కిందకు వదలడం లేదని వివరించారు. వెంటనే భైరాగినాయుడు స్పందించి ఫోన్‌లో వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు, ఇఇ ప్రదీప్‌తోను మాట్లాడారు. పై మండలాల గ్రామాలకు సాగునీరు అందించేటట్లు చూడాలని కోరారు. వెంటనే రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరాలి

ప్రజాశక్తి- పొందూరు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కోర్సుల ప్రవేశాలపై సోమవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు శశిభూషణరావు, రవికుమార్, శ్రీనివాస్ యాదవ్, రవిబాబులు మండలంలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరడం వల్ల లభించే ప్రయోజనాలు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సదుపాయాలను వివరించారు. పొందూరుతో పాటు ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు మండలాల్లోని కళాశాలల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్‌మనోహర్, దుగ్గివలస రాంప్రసాద్, అధ్యాపకులు ఉన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయ

బిర్లంగికి ఆర్‌టిసి బస్సు సేవలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో బిర్లంగి, మశకాపురం, తోటూరు గ్రామాలకు ఆర్‌టిసి బస్సును జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ సోమవారం ప్రారంభించారు. ఆర్‌టిసి బస్సు సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. దీంతో ఎట్టకేలకు ఆర్‌టిసి సేవలు ఎట్టకేలకు మోక్షం కలిగింది. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్, మండల జెసిఎస్ అధ్యక్షులు ఆశి పురుషోత్తం, టౌన్ జెసిఎస్ అధ్యక్షులు సాలిన ఢిల్లీరావు, బాకీ లక్ష్మీనారాయణ, దక్కత నోకయ్య, రంగాల జాని, కారంగి త్రినాథ్, సంతోష్ ముందాల్, లోపింటి దీనబంధు, రంపత్ని చిట్టిబాబు, చిరంజీవి, దుపన వెంకటరావు పాల్గొన్నారు.

మోడల్ ప్రశ్నాపత్రాల పంపిణీ

మెళియాపుట్టి: విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎంఇఒలు ఎస్.దేవంద్రరావు, ఎం.పద్మనాభరావు అన్నారు. మండలంలోని కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్.వెంకట్రావు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్.వి.చలం ఆర్థిక సహకారంతో యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్టు పేపర్లను 35 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరజాడ ఎంపిటిసి దాసరి రవికుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆర్.రాజశేఖర్ యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి కంచరాన రమేష్, ఉపాధ్యాయులు కె.శ్రీరాములు, టి.గోపాలకృష్ణ, యతిరాజు, బాలరాజు, అర్జునుడు, పి.బుడ్డి, డి.దీనబంధు పాల్గొన్నారు.

మోడల్ టెస్టు పేపర్లను అందజేస్తున్న ఎంఇఒలు

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని, రాహుల్‌గాంధీ ప్రధాని అయిన వెంటనే ప్రత్యేక హోదా ఫైల్‌పై తొలి సంతకం చేస్తారని డిసిసి అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు అన్నారు. స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎపిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. 2019 ఎన్నిలకల ప్రచారంలో అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా కోసం కేంద్రాన్ని డిమాండ్ చేస్తామన్న వైసిపి ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఏమి సాధించారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోలవరానికి జాతీయ హోదా, విశాఖలో రైల్వేజోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఏనాడైనా కేంద్రాన్ని ప్రశ్నించారా అని నిలదీశారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి నేడు నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి 2024 ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అన్ని నియోజక వర్గాల్లో పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రెళ్ల సురేష్, నగర అధ్యక్షులు దేశెల్ల గోవింద మల్లిబాబు, పైడి నాగభూషణం, కూరాకుల లక్ష్మణరావు, వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పరమేశ్వరరావు

మాట్లాడుతున్న కళా వెంకటరావు

బిసిలకు అన్యాయం

ప్రజాశక్తి- జి.సిగడాం

బిసిలు ఏకతాటిపై నడవాలని పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ బిసిలకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. వైసిపి పాలనలో బిసిలు వెనకబడి పోయారని, బిసి సంక్షేమానికి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు, వివిధ కార్పొరేషన్‌ల ద్వారా చేయూత అందించారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా బిసిలను చిన్నచూపు చూస్తోందన్నారు. రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా బిసిలంతా ఏకతాటిపైకి వచ్చి టిడిపికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవి కుమార్, ప్రధాన కార్యదర్శులు బుజ్జి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘ నాయకులు బి.అప్పల నాయుడు, బిసి నాయకులు, గ్రామకమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

'ఒపిఎస్'కే ఓటు వేస్తాం

కవిటి: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని యుటిఎఫ్ మండల శాఖ స్పష్టం చేసింది. యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు సోమవారం స్థానిక ఎంఆర్‌సిలో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్లను ఎంఇఒ ధనుంజయ మజ్జి ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్, మండల అధ్యక్షుడు జానకిరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం తమను మోసం చేసిందని ఆరోపించారు. భవిష్యత్‌లో మళ్లీ మోసపోకుండా పాత పెన్షన్ పథకం కొనసాగిస్తామని తమకు లిఖిత పూర్వక హామీ ఇచ్చి, మేనిఫెస్టోలో దాన్ని పొందుపరిచిన పార్టీకే తమ ఓటని స్పష్టం చేశారు. అనంతరం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్లను మండలంలోని ప్రధాన కూడళ్లతో పాటు పలు ప్రాంతాల్లో అతికించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, కోశాధికారి మనోజ్ మహారాణా, సుమన్, శ్రీధర్, శరత్, రవి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి- పొందూరు

విజయనగరం జిల్లా బండపల్లి తహశీల్దార్ ఎస్.రమణయ్యను విశాఖపట్నంలో తన అపార్ట్‌మెంట్ వద్ద దారుణంగా హత్య చేయడాన్ని జిల్లా విఆర్ఎల సంఘం అధ్యక్షులు తెండేల త్రినాధరావు, సంఘసభ్యులు ఖండించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మాట్లాడారు. విశాఖపట్నంలో ఇటువంటి ఘటన జరగడంతో రెవిన్యూ ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. భూమాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోవడం వలనే ఇటువంటి దారుణాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి భూ మాఫియాపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ రమణయ్య హత్యకు కారకులైన వారిని వెంటనే పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రమణయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో విఆర్ఎలు ఉన్నారు.

తలపాగాను నేస్తున్న వెంకటరమణ, సవరాజు

మల్లన్నకు తలపాగా

ప్రజాశక్తి- లావేరు

మండల కేంద్రంలో పెద్దవీధికి చెందిన కాసిన వెంకటరమణ, సవరాజులు ప్రతి ఏడాది మాదిరిగా శ్రీశైలం భ్రమరాంభిక మల్లన్నకు శివరాత్రికి ఇక్కడ నుంచి తలపాగాను చేనేతకారులు తీసుకువెళతారు. సోమవారం తలపాగాను మగ్గంపై నేత నేసేందుకు ప్రారంభించారు. పొడవు 365 అడుగులు, వెడల్పు రెండున్నర అడుగులతో నేత నేస్తున్నామని వెంకటరమణ తెలిపారు. నేతపూర్తయిన వెంటనే గ్రామంలో ఊరేగించి శ్రీశైలం తీసుకువెళ్తామని తెలిపారు.

ఆక్రమణల నుంచి కాపాడాలి

టెక్కలి : మండలంలోని శ్యాంసుందరాపురానికి చెందిన కుంచి సుధకు చెందిన జగనన్న కాలనీ స్థలాన్ని రెవెన్యూ కార్యాలయం ఉద్యోగి నాగు ఆక్రమించుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని రావివలసకు చెందిన బాధితురాలి తమ్ముడు చింతాడ విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితురాలి భర్త చనిపోయారని, ఆమె పిల్లలకు చెందిన స్థలాన్ని కాపాడాలని కోరారు.

రూ.2.50 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం

కోటబొమ్మాళి: మండలంలో పెద్దహరిశ్చంద్రపురంలో రాజరాజేశ్వరి సహిత వెంకటేశ్వర స్వామి పంచాయతన ఆలయాన్ని పునర్నిర్మాణం జరుగుతుంది. ఆలయం ముందు భాగంలో చెరువు, పక్కన శ్మశానవాటిక ఉండటంతో చాలా మంది యాత్రికులు ఇది కాశీకి పోలిన ఆలయంగా చెబుతున్నారు. ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి మహారాజు హరిశ్చంద్రపురం, ప్రియాగ్రహారాలకు బ్రాహ్మణులకు 400 ఏళ్ల క్రితం అగ్రహారంగా ఇచ్చారు. అద్దమణుంగుల వెంకు బాయమ్మ, వెంకన్న దంపతులు తమశేష జీవితాన్ని కాశీలో గడుపుటకు నిర్ణయించుకొని తమ సంపదను రాజరాజేశ్వరీ సహిత వెంకటేశ్వర సహిత అను నామ ధ్యేయంతో నిర్మించారు. ఈ ఆలయానికి ఇరు వైపులా రాజురాజేశ్వరీ అమ్మవారు, జగన్నాథ స్వామి ఆలయాలు నిర్మించారు. గ్రామస్తులు, దాతల సహకారంతో పునర్మిర్మాణం సుమారు రూ.2.50 కోట్లు కేటాయించారు. ఈ యేడాది మార్చి 15,16,17 తేదీల్లో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు పూజారి సత్యనారాయణ, పూజారి సత్యం, బల్లి కామరాజు, విశ్రాంతి ఉపాధ్యాయుడు చింతాడ సత్యనారాయణలు తెలిపారు. ఈ ఆలయానికి 21 ఎకరాల భూమి ఉండగా, అందులో ఏడెకరాల భూమిని రజకులకు, నాయబ్రాహ్మణులకు కేటాయించారు.

నిర్మిస్తున్న శివాలయం

తహశీల్దార్ల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

స్థానిక తహశీల్దార్‌గా ఎల్.రామారావు సోమవారం భాద్యతలు చేపట్టారు. ఈయన విశాఖపట్నం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పరిధిలో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జి.సిగడాం: నూతన తహశీల్దార్‌గా బి.రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో పనిచేసిన ఈయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన తహశీల్దార్ పుష్పగుచ్ఛం అందించారు.

పొందూరు: పొందూరు తహశీల్దార్‌గా ఎం.పాల్ కిరణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విశాఖ కలెక్టరేట్‌లో ఎఒగా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై దృష్టిసారించి పరిష్కరిస్తానన్నారు.

ఇచ్ఛాపురం : ప్రభుత్వ అదేశాలు మేరకు మండలంలో చురుగ్గా ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేపడతామని తహశీల్దార్ మూల భాస్కర్ అప్పారావు అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాడేరు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తూ ఇక్కడకు తహశీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు అరుదైన అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. సచివాలయాల్లో నూతన ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేపడుతున్నామని తెలిపారు

మెళియాపుట్టి : మెళియాపుట్టి తహశీల్దార్‌గా కె.జానకమ్మ బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లా కోటవురట్ల మండలం తహశీల్దార్‌గా పని చేస్తూ... ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన తహశీల్దార్ పి.సరోజనమ్మ సార్వత్రిక ఎన్నికలు బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలానికి వెళ్లిపోయారు. డిటి శంకరరావు, ఆంజై వైకుంఠరావు, కృష్ణారావు, విఆర్ఒలు గిరి, అన్నాజీరావు, శ్యాముల్ ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

జి.సిగడాం : రవికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

రోడ్డు పనులకు శంకుస్థాపన

సోంపేట : మండలంలోని జింకిభద్ర, బెంకిలి రహదారి పనులకు సోమవారం స్థానిక ఎంపిపి నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సిఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ టి.పద్మావతి, నాయకులు చంద్రశేఖర్, ఎస్.జానీ, పి.అనంత్, బాబూరావు, పి.ధర్మేంద్ర, టి.షణ్ముఖరావు, టి.ప్రసాద్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి దాసు

ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న విజయకుమారి

'ప్రజ్ఞా వికాస' ప్రశ్నాపత్రాలు విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా వ్యాప్తంగా పదోతరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఈ నెల 6, 7, 8 తేదీల్లో ప్రజ్ఞావికాస పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా సిద్ధం చేసిన ప్రశ్నాపత్రాలను సోమవారం బలగ మున్సిపల్ హైస్కూల్‌లో డిప్యూటీ డిఇఒ విజయ కుమారి, పూర్వపు డిప్యూటీ డిఇఒ కొత్తకోట అప్పారావు, హైస్కూల్ హెచ్ఎం మురళీకృష్ణలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన జరుగుతున్న ప్రజ్ఞావికాస పరీక్షకు పదోతరగతి విద్యార్థులు హాజరై మోడల్ పరీక్ష సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ కేవలం పోరాటాలకే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారి ఉన్నతికి తోడ్పాటు అందించేందుకు పనిచేస్తున్నారన్నారు. పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఈ పరీక్షలు దోహదపడతాయన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరీష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలహీన పడుతోందని, పోటీ పరీక్షల్లో అర్హత పొంది, నైపుణ్యం గల విద్యనందించే అర్హులైన ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు అందుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.చందు, బాలికల కన్వీనర్ రేవతి, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి పాల్గొన్నారు.

జగదీష్‌రావుకు చెక్కును అందజేస్తున్న ఎస్‌పి రాధిక

హోంగార్డుకు చెక్కు అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లా హోంగార్డు విభాగంలో పనిచేస్తూ గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు సిహెచ్ జగదీష్‌రావుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో తన తోటి జిల్లా హోంగార్డులు స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చిన ఒక్కరోజు వేతన మొత్తం రూ.4.20 లక్షల చెక్కును జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధిక చేతులమీదుగా అందజేశారు. ఆయన 2వ పట్టణ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వర్తించేవారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎటువంటి అవసరం ఉన్నా పోలీసుశాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.వి.నర్సింగరావు, కుటుంబసభ్యులు ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న జీవితేశ్వరరావు

ఆక్రమణలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురయ్యాయని, వాటిని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు కోరారు. పలాస తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ ఎస్.వి.వి.ఎస్.నాయుడును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చెరువులు, కాలువలు ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చిందని, ఆ ఆదేశాలను పలాస-కాశీబుగ్గలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జా దారులు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులను భజనలు చేస్తూ అక్రమాలకు పాల్పడ్డాతున్నారన్నారు. వినతిపత్రం అందజేస్తున్న వారిలో శ్యాం సుందర్, సత్యం ఉన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ

ప్రజాశక్తి- పొందూరు

మండలం రాపాకలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు ఆధ్వర్యంలో సోమవారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, పట్నాన పారం నాయుడు, కొంచాడ గొల్లయ్య, చింత మహేష్, ప్రభాకర్, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

తెలగలను బిసిల్లో చేర్చాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉత్తరాంధ్రలో ఉన్న తెలగ సామాజిక వర్గాన్ని బిసి జాబితాలో చేర్చాలని ఉత్తరాంధ్ర జిల్లాల తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లంట్ల వెంకట రామారావు డిమాండ్ చేశారు. జిల్లాలో ఇచ్ఛాపురం నుంచి ఆయన చేపట్టిన పాదయాత్ర సోమవారం శ్రీకాకుళం చేరుకుంది. ఈ సందర్భంగా పెద్దపాడు రోడ్డులో ప్రైవేటు కళ్యాణ మండపంలో జిల్లా తెలగ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రొక్కం సూర్య ప్రకాశరావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలగ సామాజికవర్గంలో 90 శాతం కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సముచిత స్థానం లేక యువత ఆత్మస్థైర్యాన్ని కోల్పోయేస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వానికి తమ సత్తా చాటాలన్న లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ ప్రారంభించామన్నారు. సమావేశంలో సుంకరి కృష్ణ, సత్యనారాయణ, త్రిపురాన రాజేంద్ర పిల్లల నీలాద్రి, పెద్ది కవిత పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న వెంకట రామారావు

మేనిఫెస్టోలో చేరుస్తాం: గుండ లక్ష్మీదేవి

తెలగ సామాజిక వర్గాన్ని బిసి జాబితాలో చేర్చడానికి తనవంతు పూర్తి సహకారాన్ని అందించడంతో పాటు టిడిపి మ్యానిఫెస్టోలో చేర్చడానికి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి చెప్పారు. ఏడు రోడ్ల కూడలివద్ద పాదయాత్ర చేపట్టిన పివి రామారావును కలసి సంఘీభావం తెలిపారు.

మాట్లాడుతున్న విశ్వనాథం

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సీనియర్ పిరియాట్రిక్ ఇన్ ఇమ్యునాలజీ శాస్త్రవేత్త గుండ విశ్వనాథం ఆకాంక్షించారు. నగరంలో కాకినాడ ఆదిత్య కళాశాల గర్ల్స్ క్యాంపస్‌లో సోమవారం విద్యార్థినులతో శాస్త్రవేత్త గుండ విశ్వనాథం ఇంట్రాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైన లక్ష్యాలు లేకపోవడంతో బిఎస్‌సి, కెమిస్ట్రీ, బిసిఎల్ వంటి కోర్సులు చదువుకొని చిన్నచిన్న పనులకు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకుంటున్న సమయంలోనే లక్ష్యాన్ని ఏర్పర్చుకొని గమ్యం దిశగా సాగేలా కృషి చేయాలని సూచించారు. తనకు కాకినాడ ఆదిత్య కళాశాలతో ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ఈ కళాశాలలోనే తాను, తన సతీమణి చదువుకున్నామని వివరించారు. తాను ఐఐటి రూర్కెలో పిహెచ్‌డి చేశానని, జర్మనీలో కూడా పనిచేశానని, అక్కడ విధులు సంతృప్తి ఇవ్వకపోవడంతో అమెరికా హార్వర్డ్ యూనివర్సిటీలో పిహెచ్‌డి పూర్తి చేశానన్నారు. ప్రస్తుతం అదే యూనివర్సిటీలో కరోనా వైరస్ వంటి పాండమిక్ వ్యాధులు సంక్రమించిన సమయంలో వాటిని ఎలా ఎదుర్కోవాలో అనే అంశంపై పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. భయం లేకుండా ముందడుగు వేస్తేనే విజయాలు సొంతమవుతాయని అన్నారు. తనకు గతంలో అమెరికా అంటే భయం ఉండేదని, కానీ ప్రస్తుతం అమెరికన్ కొరియన్ల సందేహాలను తీరుస్తున్నట్లు వివరించారు. అవకాశాల కోసం ముందుగా సంసిద్ధులై ఉండాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, ప్రముఖ విద్యావేత్త జామి భీమశంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుద్ధుని మార్గంలో పయనించాలి

కొత్తూరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు గతేడాది బుద్ధుని విగ్రహం ఆవిష్కరించారు. సోమవారానికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్, ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు బుద్ధుని విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కోపతాపాలను విడనాడి సత్యమార్గంలో ప్రయాణించాలన్నారు. బుద్ధుని సూక్తులు అలవారుసుకోవలన్నారు. కార్యక్రమంలో పడల.వెంకట కష్ణ,బి.గోవిందరావు, యస్.గోపాల్,వి.నారాయణ రావు సారిపిల్లి.గౌరీ పలువురు పాల్గొన్నారు.

ఆధునిక విద్యతో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి- పలాస

ఆధునిక విద్యతో ఉత్తమ ఫలితాలు అందుకోగలమని ఎంఇఒ-2 సిహెచ్.సత్యం అన్నారు. స్థానిక కాశీబగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చిన్నంనాయుడు అధ్యక్షతన ఐసిటి సిములేషన్‌పై సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో టెక్కలి, నందిగాం, వజ్రపుకొత్తూరు, పలాస, మందస మండలాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని ఐఎఫ్‌పి ప్యానళ్లను సమర్థవంతంగా వినియోగించడంలో కొత్త సాంకేతిక నైపుణ్యాలు, వర్చువల్ ప్రయోగశాలలు, కృత్రిమ మేథపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇలాంటి ఆధునిక పద్ధతుల ద్వారా తరగతి బోధనలు విద్యార్థులు ప్రపంచస్థాయి పోటీని ఎదుర్కునే సామర్థ్యాన్ని పొందగలరని తెలిపారు. రిసోర్స్‌పర్సన్లు కొయ్యాన శ్రీనివాసరావు, గౌతముడు, ఢిల్లేశ్వరరావు, సులోచన శిక్షణ ఇచ్చారు.

కాశీబుగ్గలో పల్లె పల్లెకు టిడిపి

పలాస : వైసిపి ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాస, కాశీబుగ్గలో సోమవారం పల్లెపల్లెకు టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి పూర్వ వైభవానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి.నాగరాజు, సప్ప నవీన్, టంకాల రవి, శంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, శాసనపురి మురళీకృష్ణ, కొరికాన శంకర్, కొత్త సత్యం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి- నరసన్నపేట

స్థానిక పద్మావతి కళాశాల విద్యార్థులు మూడేళ్ల చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన ఆర్థిక సాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని నర్సింగురాయుడుపేటకు చెందిన బొడ్డాన పుష్ప రాణి కుమార్తె మూడేళ్ల చిన్నారి త్రివేణి వారం రోజుల క్రితం మేడ పైనుంచి జారిపడి తలపై కణత ఏర్పడి తీవ్ర అస్వస్థతకు గురైంది. చిన్నారిని శ్రీకాకుళంలో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్చగా శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తెలియజేశారు. ఈ విషయం సామాజిక మాధ్యమల ద్వారా తెలుసుకున్న పద్మావతి కళాశాల విద్యార్థులు బాధిత కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని సోవారం అందజేశారు. ఆమె త్వరగా కోలుకోవాలని కోరారు. తల్లి ఇటీవలే భర్తను కోల్పోగా కులీ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది.

వెంకన్న చౌదరిపై ఆరోపణలు తగవు

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి- పలాస

మాజీ మంత్రి గౌతు శివాజీ అల్లుడు వెంకన్న చౌదరిపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం తగదని, ఆ రోపణలను వైసిపి నాయకులు రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం స్వీకరిస్తానని పిసిఎంఎ మాజీ అధ్యక్షుడు మల్లా శ్రీనివాస్ సవాల్ విసిరారు. వైశ్య సంఘం నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు. జీడి పప్పు వ్యాపారుల నుంచి గతంలో అల్లుడు టాక్స్ పేరుతో వసూలు చేస్తారని ఆరోపించడంలో వాస్తవం లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా వ్యాపారులకు అండగా ఉండి ఎన్నో రకాలుగా అప్పటి ఎర్రన్నాయుడు, అచ్చెన్నాయుడు, గౌతు శివాజీ, గౌతు శిరీష సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వంలో వ్యాపారులు బయటకు మాట్లాడేందుకు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు వద్ద మెప్పు కోసం కొంత మంది వైశ్య వైసిపి నాయకులు వెంకన్న చౌదరిపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సమావేశంలో టిడిపి వాణిజ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాసనపురి మురళీకృష్ణ, టిడిపి జిల్లా వాణిజ్య విభాగం నాయకులు టంకాల రవి శంకర్‌గుప్తా, మాజీ కౌన్సిలర్ మోహనరావు, తంగుడు హరశంకర్, మాజీ కౌన్సిలర్ శాసనపురి మోహనరావు పాల్గొన్నారు.

గిరిబాబును సన్మానిస్తున్న వార్డు ప్రజలు

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. పలాస లేబర్ కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా వార్డులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి వార్డుకూ నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి తాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ముందుగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు వార్డు ప్రజలు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్ అంబటి మాధురి, పప్పల ప్రసాద్, అంబటి రాంబాబు పాల్గొన్నారు.

తాపీమేస్త్రీల సంఘ భవనం ప్రారంభం

ప్రజాశక్తి- సోంపేట

పట్టణంలోని రామ చెరువు సమీపంలో జెడ్‌పి, ఎంపిపి నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన కనకదుర్గ తాపీమేస్త్రీల సంఘ భవనాన్ని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌లు సోమవారం ప్రారంభించారు. సందర్భంగా సంఘ అధ్యక్షుడు తోట మోహన్ రావు, ఉపాధ్యక్షుడు కోలా దుర్యోధనతో పాటు సుమారు 150 మంది వెసిపి పార్టీలో చేరారు. వారికి సాయిరాజ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి నిమ్మన దాసు, సర్పంచ్ ప్రభావతి, నాయకులు ఎస్.భాస్కరరావు, బి.శ్రీకృష్ణ, కె.నెహ్రూ, బి.వైకుంఠరావు, పి.కామేష్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

టిడిపి గెలుపే లక్ష్యం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ప్రతి కార్యకర్త టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ కోరారు. మండలంలోని చిన్నసాన, గుడివాడ, జీయన్నపేట గ్రామాల్లో జనసేన, టెక్కలి నియోజకవర్గ నాయకులతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడుకు, ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలుపునకు కృషి చేయాలన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని తరగతుల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బిసిలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అందుకే టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పాటు కాగానే బిసిలకు రక్షణ చట్టాన్ని చంద్రబాబు తీసుకొచ్చారని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, టెక్కలి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు పూజారి శైలజ, పల్లి కోటేశ్వరరావు, గొండు లక్ష్మణరావు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఐఐటిపై అవగాహనా సదస్సు

నరసన్నపేట : పట్టణంలోని జ్ఞానజ్యోతి స్కూల్ విద్యార్థులకు ఐఐటిపై సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. విశాఖ ఎన్ఎడి దీక్ష జూనియర్ కాలేజ్ ఎంఎస్‌సి ఫిజిక్స్ లెక్చరర్ బి.బి.వి.ఫణికుమార్, ఫిజియో మెట్రిక్ స్పెషలిస్టు హెచ్‌ఆర్, కన్సల్టెంట్ ప్రకాష్‌సూర్యలు పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణ

ఎస్ఐలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలో రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా హరికృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజా సమస్యల పరిష్కారంలో తనవంతు కృషి చేస్తానన్నారు.

జి.సిగడాం: జి.సిగడాం ఎస్ఐగా మధుసూదనరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వజ్రపుకొత్తూరు నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎస్ఐ సిహెచ్ రామారావు వజ్రపుకొత్తూరు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది పుష్పగుచ్ఛం అందించారు.

ఐతమ్ అధ్యాపకుని ఫెలోషిప్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఇఇఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ ఆచార్యకు కర్నాటక మంగళూరు శ్రీనివాస యూనివర్సిటీ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ కోర్సు డిగ్రీని మంజూరు చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. 'ఆన్ ఆఫ్ గ్రిడ్ బేస్డ్ ఆప్టిమల్ పవర్ ట్రాన్సిమిషన్ విత్ ఇంటిగ్రేటెడ్ హైబ్రిడ్ రెన్యుబుల్ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్' అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ బిఎం మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్లో ఈ ఫెలోషిప్ డిగ్రీని యూనివర్సిటీ మంజూరు చేసిందన్నారు. ఈయనకు డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరెన్డ్ డీన్ డాక్టర్ డి.ఆజాద్, అకాడమిక్ డీన్ డాక్టర్ డి.విజయకుమార్, ఇఇఇ హెచ్‌డి డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ఇచ్ఛాపురం : మండలంలోని పురుషోత్తపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు కారపాడు టోల్ ప్లాజా సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలపై సోమవారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడంపై, ప్రాముఖ్యతపై విద్యార్థులను చైతన్యం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా ప్రాజెక్టు మేనేజర్లు సెంథిల్ కుమార్, ప్రసాద్, ప్లాజా మేనేజర్ జి.వి.రమణారావు, సేఫ్టీ మేనేజర్ కిరణ్‌కుమార్, సంజయ్, ఇన్సిడెంట్ మేనేజర్ రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.లత పాల్గొన్నారు.

ఆపరేటర్ల సమ్మెకు జనసేన మద్దతు

టెక్కలి : న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న ప్రొక్లెయినర్ ఆపరేటర్లు సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్ సోమవారం సంఘీభావాన్ని ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రానైట్ యజమాని మధుబాబుకు డిమాండ్లతో కూడలిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు రోజులుగా సమ్మె చేస్తుంటే... గ్రానైట్ యజమానులు స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి చర్చించనున్నట్లు తెలిపారు. ఈయనతో పాటు గవరయ్య, కుమారస్వామి, గడ్డెయ్య, భాస్కర్, విశ్వనాథం, గణేష్ ఉన్నారు.

కుమార్ నాయక్‌కు అవార్డు

పలాస: తిరుపతిలో ఐఎఫ్ఎంఎ ఇండియన్ ఫిల్మ్‌మేకర్స్ అసోసియేషన్ సౌజన్యంతో మహతి కళాక్షేత్రంలో పలాసకు చెందిన డాక్టర్ కుమార్ నాయక్‌కు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 'బెస్ట్ యాక్టర్ ఫిలిం అవార్డు' అందుకున్నారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జయప్రకాష్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నాగసత్య, యానిమల్ సినిమా విలన్ ఉపేంద్ర, వినయ్ చేతులమీదుగా సోమవారం అవార్డును అందుకున్నారు. మందస జమీందారుల పాలనలో రైతు ఉద్యమంలో భాగంగా చారిత్రాత్మకమైన వీరనారి వీర గున్నమ్మ సినిమాలో రాజగురువు పాత్రకు ఈ అవార్డును అందజేశారు. ఈ మేరకు సినిమా దర్శకుడు గోన అప్పారావుకు నాయక్ అభినందనలు తెలిపారు.